# సేవకుడిగా పనిచేస్తా..


జిల్లా కేంద్రంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను ఎత్తుకొని ఊరేగిస్తున్న అభిమానులు

- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి
- అభివృద్ధి విఘాతకులను తరమికొట్టండి
- కాంగ్రెస్, బీజేపీవి దుర్మార్గపు రాజకీయాలు
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ, నవంబర్ 18 : అభివృద్ధి చూసి ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే సేవకుడిగా పనిచేస్తానని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని మునిమోక్షం, అమ్మపూరం, మాదారం, నాగంబాయితండాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మునిమోక్షంలో మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. రైతులకు రైతుబంధు అవసరం లేదంటున్న కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వస్తే నిలదీయాలన్నారు. పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ప్రతిఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. కులాల పేరుతో వచ్చే నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**కారుగుర్తుకే మా ఓటు..**

ఎన్నికల ప్రచారంలో భాగంగా అమ్మపూరంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రచారం చేస్తుండగా, దివ్యాంగురాలు మంజుల కారు గుర్తుకే మా ఓటు వేసి శ్రీనన్నను గెలిపించుకుంటామని చెప్పారు. అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు అండగా ఉంటామన్నారు.

**సొంతగూటికి బీఆర్ఎస్ నాయకులు..**

హన్వాడ మండలం కొనగట్టుపల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరగా, తిరిగి గౌరైకాపరుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు శాంతయ్య యాదవ్, మాజీ జెడ్పీటీసీ నర్సింహులు ఆధ్వర్యంలో చెన్నయ్య, బబప్ప, రాఘు, కేశవులు, గోవింద్‌తో పాటు మరో10మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, ఎంపీపీ బాల్‌రాజ్, జెడ్పీటీసీ విజయనిర్మల, సింగిల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్ వెంకటయ్య, కృష్ణయ్యగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, సర్పంచులు రాములమ్మ, శంకర్, ర్యాకమయ్య, జ్యోతి, ఎంపీటీసీలు భాగ్యమ్మ, సోనిబాయి, నాయకులు శేఖర్, నరేందర్, లక్ష్మయ్య, జంబులయ్య, బసిరెడ్డి, సత్యం, శ్రీనివాసులు, హరిచందర్, రామణారెడ్డి, సత్యం, చెన్నయ్య, పాపయ్య, సుక్కయ్య, సంగమేశ్వర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**పేదలకు అండగా ఉంటాం..**

మహబూబ్‌నగర్, నవంబర్ 18 : పేదలకు అండగా నిలుస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శనివారం న్యూటౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వానగుట్ట, కొత్తగంజి, సింహగిరికి చెందిన ప్రజలు మంత్రిని కలిసి తమకు ఇండ్ల పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇందుకు మంత్రి స్పందించి కష్టపడి కట్టుకున్న ఇండ్లకు హక్కులు లేకపోవడం బాధాకరమని, అన్ని విధాలుగా అండగా నిలిచి యాజమాన్య హక్కుల వచ్చేలా చూస్తామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, కౌన్సిలర్లు నర్సింహులు, జాజిమొగ్గ నర్సింహులు, వార్డు అధ్యక్షుడు శివ, సత్యం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


హన్వాడ : బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి


జిల్లా కేంద్రంలో పూరీలు చేస్తున్న మంత్రి

**బీఆర్ఎస్‌లో చేరిక..**

జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ పార్టీ కార్యాలయంలో గౌరైల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతన్నయాదవ్, ముదిరాజ్ సంఘం నాయకుడు గాలయ్య ఆధ్వర్యంలో బండ్లగేరికి చెందిన నరేశ్, రాము, ఆంజనేయులుతోపాటు 50మంది నాయకులు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే 31వ వార్డుకు చెందిన కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్ సయ్యద్ ఆధ్వర్యంలో ఎండీ మసూద్, బలాల, ఎండీ జకీ, ఎండీ ఇలియాజ్, ఎండీ ఆరిఫ్, ఎండీ ఆమేర్‌తోపాటు 30మంది నాయకులు మంత్రి సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు.

**అభివృద్ధి విఘాతకులను తరమికొట్టాలి..**

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 18 : పదేండ్లలో మహబూబ్‌నగర్‌ను ఊహించని విధంగా అభివృద్ధి చేశామని, ఓట్ల కోసం వచ్చే అభివృద్ధి విరోధులను తరిమికొట్టాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ, వడ్డెరబస్తీ, టీచర్స్‌కాలనీ, పాలకొండ తండా, భాగ్యనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల ప్రకాశ్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కట్టా రవికిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోసకారి రేవంత్

- ముదిరాజ్‌లను మోసం చేసిన కాంగ్రెస్
- రాజకీయంగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ కృషి
- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాశ్
- కులవృత్తులకు పూర్వ వైభవం : మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- ముదిరాజ్‌లతో ఆత్మీయ సమ్మేళనం, హాజరైన ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి


మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి, నవంబర్ 18 : ముదిరాజ్ బిడ్డలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, రౌడీ రాజకీయాలకు కేరాఫ్‌గా మారిన రేవంత్‌కు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాశ్ అన్నారు. శనివారం కోస్గి మున్సిపాలిటీలోని ఏబీకే ఫంక్షన్ హాల్‌లో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనానికి గనులు, భూగర్భవనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండప్రకాశ్ మాట్లాడుతూ అధికంగా జనాభా కలిగిన ముదిరాజ్‌లను రాజకీయంగా ఎదిగే దిశగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముదిరాజ్ బిడ్డనైన నన్ను పార్లమెంటు నుంచి శాసన మండలి చైర్మన్‌గా క్యాబినెట్ హోదాను కల్పించినట్లు పేర్కొన్నారు. ముదిరాజ్‌ల ఆత్మగౌరవాన్ని పెంచేలా సొసైటీలు, మత్స్యశాఖలతో అధికారాన్ని కట్టబెట్టినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో ఐదు ఎకరాల్లో ముదిరాజ్ భవన్ నిర్మాణాన్ని చేటపట్టడంతోపాటు రూ.3కోట్లతో మహబూబ్‌నగర్‌లో, రూ.2కోట్లతో వనపర్తిలో, రూ.కోటితో కొడంగల్‌లో, రూ.30లక్షలతో కోస్గిలో ముదిరాజ్ భవన నిర్మాణాలకు భూమిపూజ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సిద్దిపేట, మెదక్, జహీరాబాద్‌లతోపాటు కుమరవెల్లి, యాదాద్రి, వేములవాడ, భద్రాచలం తదితర పుణ్యక్షేత్రాల్లో ముదిరాజ్ భవన్ నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. ముదిరాజ్‌ల ముద్దుబిడ్డ పండుగ సాయన్న విశిష్టతను చాటేలా మహబూబ్‌గనర్‌లో విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆత్మగౌరవాన్ని పెంచినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా షాద్‌నగర్, పరిగి, చేవెళ్ల ప్రాంతాల్లో కూడా విగ్రాహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో 300 విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్న వెల్లడించారు. తెలంగాణ ముదిరాజ్ బిడ్డ పోలీస్ కిష్టప్ప విగ్రహాన్ని నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడమే కాకుండా ఆయన బిడ్డను డాక్టర్ చదివించినట్లు పేర్కొన్నారు. కాసాని జ్ఞానేశ్వర్, ఎర్రశేఖర్, నీలం ముదిరాజ్‌ను రేవంత్‌రెడ్డి మోసం చేశారని విమర్శించారు. ముదిరాజ్ బిడ్డకు రావాల్సిన ఎమ్మెల్యే టికెట్‌ను మోసం చేసి మార్కెట్‌లో అమ్ముకున్నట్లు ఆరోపించారు. ముదిరాజ్‌ల ఆత్మగౌరవానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపి ఎమ్మెల్యేగా పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

**కులవృత్తులకు ప్రోత్సాహం..**

అంతరిస్తున్న కులవృత్తులకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చి సీఎం కేసీఆర్ అని మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. మత్స్య సహకార సంఘాల ఏర్పాటుతోపాటు ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేయడంతోపాటు ప్రత్యేకంగా వాహనాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాలు ముదిరాజ్‌ల అభివృద్ధిని పట్టించుకోలేదని, తద్వారా అన్నింటా వెనుబడిపోయి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముదిరాజ్‌ల ఆత్మగౌరవం పెరిగేలా ఎన్నో అద్భుత సంక్షేమ పథకాలను అందించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సహకారం అందంచినట్లు పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో కూడా ముదిరాజ్‌లకు పెద్ద పీట వేసే దిశగా సీఎం కృషి చేయనున్నారని, బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**కాంగ్రెస్ నమ్మితే మోసపోతాం..**

సీఎం కేసీఆర్ హయాంలోనే ముదిరాజ్‌ల ఆత్మగౌరవం పెంచేలా ఎన్నో కార్యక్రమాలు రూపుదిద్దుకొన్నట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తెలిపారు. అదే తరహాలో రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో ముదిరాజ్ బిడ్డలకు అధిక అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే అన్నారు. రేవంత్‌రెడ్డి జిమ్మిక్కుల రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, వారే తగిన బుద్ధి చెబుతారన్నారు. టికెట్లు ఇవ్వకుండా డబ్బు సంచులు అందించిన వారికి అమ్ముకున్నారని విమర్శించారు. గతంలో కూడా ఓటుకు నోటు కేసులో ప్రధానంగా ఉన్నాడని, అటువంటి వ్యక్తి ప్రజాసంక్షేమానికి పాటుపడతాడంటే ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ప్రజల మధ్యకు వెళ్లి ఓట్లు అడిగే దమ్ము రేవంత్‌కు లేదని, ఓడిపోతాననే భయంతోనే బీఆర్ఎస్ కార్యకర్తలపై, వాహనాలపై దాడులు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియొద్దీన్, ఎన్నికల పరిశీలకులు కిషన్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష, దౌల్తాబాద్ జెడ్పీటీసీ మైపాల్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కృష్ణ, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, నియోజకవర్గ అధ్యక్షుడు నర్సింహులు, బాల్‌సింగ్, సలీం, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు రాజేశ్, కౌన్సిలర్లు శ్రీను, బాలేష్, మద్దూరు సర్పంచ్ వెంకటయ్య, ముదిరాజ్ నాయకులు బాలకిశోర్, శివకుమార్, జగన్, అంతయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మా కుటుంబమంతా 'ఆల'కే మద్దతు


ఇంటి తలుపుకు అంటించిన ప్లెక్సీ

భూత్పూర్, నవంబర్ 18 : మండలంలోని అన్నాసాగర్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికే మా కుటుంబంలోని ఓట్లన్నీ వేస్తామని తీర్మానించుకొని ఇంటి ప్రహరీకి పోస్టర్‌ను అతికించారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. అన్నాసాగర్‌కు చెందిన శ్రీనివాస్‌గౌడ్, సునంద దంపతులు, కుమారులు, కోడళ్లు అందరూ కలిసి నియోజవకవర్గానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసిన కృషిని అభినందిస్తూ మా ఓట్లన్నీ కారు గుర్తుకే వేస్తామంటూ పోస్టర్ రూపొందించారు. సాగునీటితోపాటు గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు, 80మందికి డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల వారు మమ్మల్ని ఓటు అడగవద్దని ఇంటికి బోర్డును ఏర్పాటు చేశారు.

MBA/B.Ed
Seats are available with or without entrance
9866958815
9392639172
9866957188